విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పార్టీ కార్యాలయాలపై దాడి దారుణం : తాతయ్య

విశాలాంధ్ర-మచిలీపట్నం : గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై వైసీపీ కార్యకర్తల దాడి చేయడాన్ని సీపీఐ కృష్ణాజిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి తాడిపత్తి తాతయ్య సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీలు వారు ఎవరి అభిప్రాయాలు వాళ్ళు ప్రచారం చేసుకుంటారు. ఈ హక్కులకి భంగం కలిగించే విధంగా ఒక పార్టీ వారు ఇంకొక పార్టీ కార్యాలయాలపై దాడిచేసి తగలబెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పదవిలో ఉన్నాం కదా అని ప్రతిపక్షాలపై ఇటువంటి దాడులు చేయడం హేయమైన చర్యగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు కలగజేసుకొని గన్నవరం ఏరియాలో శాంతిభద్రతలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నందం కుటుంబ సభ్యులకు మంత్రి జోగి పరామర్శ

విశాలాంధ్ర-పెడన : నందం కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పరామర్శించారు. పట్టణానికి చెందిన చేనేత, కలంకారి పారిశ్రామికవేత్త నందం వెంకటేశ్వరరావు సతీమణి నందం సరస్వతి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పెడన మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, కౌన్సిలర్లు మెట్ల గోపి ప్రసాద్, బళ్ళ గంగయ్య తదితరులు నివాళులర్పించారు.

విశ్వాసం కోల్పోతున్న 'స్పందన'

విశాలాంధ్ర-విజయవాడ : ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ప్రజలలో విశ్వాసం కోల్పోతుందని సీపీఐ కృష్ణాజిల్లా ఇన్‌చార్జ్ కార్యదర్శి టి.తాతయ్య సోమవారం ఒక ప్రటనలో తెలిపారు. సుదూర ప్రాంతం నుంచి ఎంతో ఆశతో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు వచ్చిన ప్రజలు, స్పందన కార్యక్రమంలో అధికారులు లేకపోవడంతో నిరాశ నిస్పృహలకు లోను ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల అనాలోచిత చర్యలతో సోమవారం వేరువేరు కార్యక్రమంలను ఏర్పాటు చేయడంతో జిల్లా కలెక్టర్ సహా అధికారులు స్పందన కార్యక్రమంలో అర్జీదారులను కలవలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దీంతో ఎన్నో ప్రయాసలకు లోనయ్యి తమ బాధలు చెప్పుకుందామని వస్తే అధికారులు లేకపోవడం, ఒకవేళ ఉన్నా వారి ఉత్తర్వులను నాయకులు పెడచెవిని పెట్టడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. ముందు ముందు స్పందన వల్ల ఎటువంటి ప్రయోజనం కనిపించకోతే ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమం ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఈ విషయంపై ప్రజలకు విశ్వాసం కలిగే విధంగా ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని కోరారు.

అర్జీల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్పందన అర్జీల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. స్పందన సమావేశపు మందిరంలో సోమవారం ఆయన తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుంచి డిఆర్‌డిఏ పీడీ పి.యస్.ప్రసాద్ తో కలసి అర్జీలను స్వీకరించారు. మొత్తం 94 అర్జీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ అర్జీదారులు విన్నవించిన సమస్యను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వారికి సంతృప్తికరమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అధికారులకు నిర్దేశించిన గడువు లోగా అర్జీలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. వృద్ధులమైన తమకు జీవనం గడుపుట కష్టంగా మారిందని, కుమారులెవ్వరూ పట్టించుకోవడం లేదని, వైద్య ఖర్చులను భరించుటకు తమకున్న కొద్దిపాటి భూమిని అమ్ముకొనుటకు కుమారుల నుండి రక్షణ కల్పించి న్యాయం చేయాలని నాగాయలంక మండలం, బర్రింకల గ్రామ కాపురస్తులు పిరాటి వెంకయ్య దంపతులు,ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ కోడూరు మండలం, పాలెంపాలెం గ్రామవాసులు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

తెలుగు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలో రైతులకు అన్యాయం చేసిన ఏ ప్రభుత్వం నిలబడలేదని తెలుగురైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణేశ్వరరావు విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ప్రభుత్వనికి ధాన్యం తోలిన 2నెలలు అయిన రైతులకు డబ్బులు రావడంలేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చేపే వైసీపీ ప్రభుత్వం రైతులపై వివక్షత చూపుతుందన్నారు. రైతుల వద్దనుండి రైతు భరోసా కేంద్రాల ద్వార ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. గత నెల 10వ తేది నుండి ధాన్యం కోనుగులు చేసిన నేటీ వరకు రైతులకు డబ్బులు రాలేదన్నారు.

24న ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఈ నెల 24న వెనిగండ్ల ఫౌండేషన్ (స్వచ్ఛంద సేవా సంస్థ) ఆధ్వర్యంలో స్థానిక వల్లభనేని రంగయ్య పబ్లిక్ స్కూల్ ఆవరణలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ వెనిగండ్ల రాము సోమవారం చెప్పారు.ఆంధ్రుల ఆరాధ్య దైవం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. గుడ్లవల్లేరులో జరుగుబోవు మెగా వైద్యశిబిరంలో దంత వైద్య పరీక్షలు, కేన్సర్ స్క్రీనింగ్, నేత్రపరీక్షలు, షుగర్, బిపి, జర్వం, జలుబు, గుండె సంబధించిన పరీక్షలు, ప్రసూతి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని గుడ్లవల్లేరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాము విజ్ఞప్తి చేసారు.

పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పెదపారుపూడి : పాఠశాల విద్యను రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరా లుగా నిర్వీర్యం చేస్తుందని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50,677 ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా ఉన్న ఉపాధ్యాయులతోనే పాఠశాలలను నడుపుతుందని అన్నారు. గత సంవత్సరం జీవో నెంబర్ 84, 85, 117, లను తీసుకువచ్చి మూడు, నాలుగు, ఐదు, తరగతులను ఉన్నత పాఠశాలకు తరలించడం ద్వారా ఆ తరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందని అన్నారు. అందు నిమిత్తము 4,250 ప్రాథమిక పాఠశాలలు దెబ్బతిన్నాయని అన్నారు. పదిమంది లోపు ఉన్న విద్యార్థుల పాఠశాలలను దగ్గరలో ఉన్న వేరే పాఠశాలకు తరలించే ప్రక్రియ ప్రారంభమైనదని అన్నారు. ఒక్క పాఠశాల కూడా మూత వేసే ప్రసక్తి లేదని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను ముక్కల చేయుటం, మాతృభాష మాధ్యమాలను రద్దు చేయడం, ఉపాధ్యాయుల పనిభారాన్ని ప్రమాణాలను దెబ్బతీయుటం, చివరకు ప్రాథమిక పాఠశాలలను వేల సంఖ్యలో మూసివేతకు సాధికార ప్రక్రియ ప్రారంభించడం తీవ్రమైన విషయాలు అని అన్నారు. ప్రభుత్వం ఈ చర్యలన్నిటిని వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలలో ప్రమాణాలు గల విద్యకు ఏర్పాట్లు చేయాలని డిటీఎఫ్ ప్రభుత్వాన్ని కోరుతున్నదని రావెళ్ల ఒక ప్రకటనలో తెలిపారు.

కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో స్థానిక కొమ్మారెడ్డి పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సొమవారం తెలిపారు. ఇటీవల గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామం శరత్ చంద్ర అండ్ ఎం ఎస్ అర్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 సం పోటీలు నిర్వహించరన్నారు. విద్యార్థులు ఇంతటి ఘనవిజయన్ని సాధించడానికి కరాటే శిక్షణ నిచ్చిన డాక్టర్ స్నూనం వెంకటేశ్వరరావును, విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రతేక స్థానం అభినందనీయమం

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్రంలో తొలిసారిగా విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక స్థానం కల్పించి, వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డికి తెలుపుతు విభిన్న ప్రతిభావంతలు అధ్యర్యంలో క్షీరాభిషేకం చేశారు. సోమవారం స్థానిక శరత్‌థియేటర్‌లోని వైసీపీ కార్యాలయంలో వైసీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి విభిన్న ప్రతిభావంతులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శరత్, కన్వీనర్ మధుకిరణ్, మురళి, ఫరూక్, భాషా పాల్గొన్నారు.

ఆశాజనకంగా అపరాల పంట

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఈ సంవత్సరం లో వరి పంట ఆశాజనకంగా వుందని దానిలోని లోటు అపరాల పంట లో తీరుతుందనే ఆశతో వున్నామని రైతులు ఆశా భావం వ్యక్తం చేశారు. మండలంలో సుమారు 10వేల ఎకరాల్లో అపరాల పైరును 2వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట వేశారు. ప్రస్తుతం పంట లో పెట్టుబడులు సైతం తక్కువుగా ఉండటంతో రైతులకు అపరాల సాగు అనుకూలంగా ఉంది. డిసెంబరు చివర్లో అపరాల చల్లి మొక్కజొన్న విత్తనాలు నాటారు.పంట 60 రోజుల్లో చేతికి వస్తుంది. ఇప్పటికే చాలా వరకు మినుము తీతలు సాగుతున్నాయి.ఈ ఏడాది ప్రకృతి సహకరించడానికి తోడు ప్రభుత్వం పంటకు మద్దతు ధర ప్రకటించటంతో రైతులు ఊపిరి పీల్చుకుంటామని అంటున్నారు.మినుము క్వింటాలకు రూ.7500 పెసర క్వింటాలకు రూ.8500 ప్రభుత్వం ధర ప్రకటించటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో పైరుకు వాతావరణం అనుకూలించక గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయెవారని ఐనంపూడి కి చెందిన రైతులు అంటున్నారు.

బాల శాస్త్రవేత్తలను తయారు చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర-మచిలీపట్నం : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి బాల శాస్త్రవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని పాఠశాల విద్య, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి. నాగమణి అన్నారు. సోమవారం ఆమె స్థానిక లేడీయాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. జిల్లాలోని 218 పాఠశాలల నుంచి 130కు పైగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ఈ ప్రాజెక్టులు రాబోయే కాలంలో ఆవిష్కరణలుగా రూపొందాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులు ఆ దిశగా నూతన ఆవిష్కరణలు చేపట్టేలా ప్రేరణ కలిగిం చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. విద్యాభి వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కోట్లలో ఖర్చు పెడుతుం దని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 28న విజయవాడలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుందని, విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆమెజిల్లా విద్యాశాఖాధికారిణి తహెరా సుల్తానా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైనందిన కార్యక్రమాల్లో సైన్సు అంతర్భాగమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిం చడం ద్వారా అద్భుతాలు సృష్టిస్తారని, పాఠశాల స్థాయి నుంచే నూతన ఆవిష్కరణలు కను గొనేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు బాటలుగా నిలుస్తాయన్నారు. విజ్ఞాన రంగంలో గొప్ప ఆవిష్కరణలు రూపొందించిన శాస్త్ర వేత్తలు సివి. రామన్, అబ్దుల్ కలామ్ చిత్రపటాలకు పుష్పా లంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ సుబ్బా రావు, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ జహీర్, ఏడీ అజీజ్, హెచ్ఎం వి.మెటిల్డారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాస్తు డెయిరీ "వాస్తు ప్రీమియం గోల్డ్ నెయ్యి" ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సూరత్ కు చెందిన ప్రముఖ పాలు పాల ఉత్పత్తుల ఉత్పత్తిదారు శ్రీ రాధే డైరీ ఫామ్ అండ్ ఫుడ్స్ లిమిటెడ్ (వాస్తు డైరీ) తన కొత్త ఉత్పత్తి వాస్తు ప్రీమియం గోల్డ్ నెయ్యిని విడుదల చేసింది. వాస్తు డైరీ వ్యవస్థాపకుడు చైర్మన్ భూపత్ సుఖాడియా మాట్లాడుతూ కంపెనీ తన కొత్త ప్రీమియం ఉత్పత్తుల ద్వారా నాణ్యత, ఆరోగ్యం నమ్మకాన్ని అందించడానికి కట్టుబడి ఉందని అన్నారు. నెయ్యి నాణ్యత, పాలు లభించే పశువుల నాణ్యత, ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. వాస్తు గోల్డ్ ప్రీమియం నెయ్యిని, సహజమైన పోషకమైన మేతను తినిపించిన పశువుల పాలతో తయారు చేస్తారన్నారు. వాస్తు గోల్డ్ ప్రీమియం నెయ్యిని ఇతరులకు భిన్నంగా ఉంటుందన్నారు.

రైతుసమస్యలపై ఉద్యమించాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలగపూడి ఆజాద్

తహసీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతు సంఘాలను బలోపేతం చేసి రైతు సమస్యలపై ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలగపూడి ఆజాద్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గం సమావేశం సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస్ కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆజాద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రైతు సంఘాలను బలోపేతం చేసి రైతు సమస్యలపై పోరాడాలన్నారు. ఆర్‌బికే ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. గత నెలలో రైతులు తోలిన ధాన్యానికి ఇప్పటివరకు నగదు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వాపోయారు. కూలీలకు రైతులు గట్టుమీదే నగదు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఉండటంతో నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో రైతుల బాధ వర్ణన జీవితంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసిన వెంటనే నగదు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరి మాసూరు చేసిన రైతులు ఆర్ బి కే సెంటర్లోకి వెళితే అక్కడ సైట్ ఓపెన్ అవ్వటం లేదని, అధికారులు జిల్లా టార్గెట్ పూర్తయింది అని చెబుతున్నారని రైతులు వాపోతున్నట్లు తెలిపారు. గత సంవత్సరం మార్చి నెలాఖరు వరకు ధాన్యం కొనుగోలు జరగగా ఇప్పుడు జిల్లా టార్గెట్ అయిపోయిందని చెప్పడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరం గా మారిందని తెలిపారు.రైతు పండించిన ధాన్యాన్ని చివరికించే వరకు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రాలు రైతులకు భరోసా కల్పించలేక పోతున్నాయని వాపోయారు. రైతు సంఘం జిల్లా మహాసభలు ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు ఆజాద్ ప్రకటించారు. ఈ మహాసభల నాటికి గ్రామస్థాయి నుండి రైతు సంఘాలు బలోపేతం కావాలని కోరారు. త్వరలోనే మహాసభ జరగబోయే తేదీని, ప్రదేశాన్ని ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులతో కలిసి చల్లపల్లి తహసీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వేమూరి రత్నగిరి రావు, అట్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు కొండయ్య, పరుచూరి శ్రీనివాసరావు, మాలెంపాటి కాంచనరావు, స్థానిక నాయకులు పరుచూరి వెంకన్న బాబు, బండి రామకృష్ణ, కొర్రపాటి ముఖర్జీ, మాలెంపాటి కోటేశ్వరరావు, కొల్లూరు శ్రీధర్, కోడె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనధికారవాటర్ ప్లాంట్‌ను నిలిపివేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పంచాయతీ ఆధ్వర్యంలో గల సుజలాం వాటర్ ప్లాంట్ అద్దెనిర్వహణలో వచ్చే నష్టాన్ని భక్తి చేయాలంటూ నిర్వాహకులు బెల్లంకొండ వెంకటేశ్వరరావు సోమవారం మొవ్వ తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందనలో ఫిర్యాదు అందజేశారని, తహసీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ విలేకరులకు వివరించారు. అర్జీల వివరాలను వివరిస్తూ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుజలాం వాటర్ ప్లాంట్‌ను పది సంవత్సరాలు పాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కరోనా కష్టకాలంలో కూడా లాభా పేక్ష లేకుండా నిర్వహిం చామని వెంకటేశ్వరరావు పేర్కొన్నారని చెప్పారు. కూచిపూడి జగనన్న కాలనీలో 94వ ప్లాటును తన అత్తగారు కు ఇవ్వగా 2021 వ సంవత్సరంలో ఆమె మరణించారని, ఈ దశలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఈ స్థలాన్ని తనకు స్వాధీనం చేశారని వివరిస్తూ ఈ స్థలంలో ఇల్లునిర్మించుకోవడానికి అధికారులు రుణం మంజూరు చేయాలని కూచిపూడి కి చెందిన పాలపర్తి వెంకటేశ్వరమ్మ కోరుతూ దరఖాస్తు దాఖలు చేశారు.

మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 2 నుంచి ప్రాక్టికల్స్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వలోని క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్. వృత్తి విద్యా కోర్సు విద్యార్థులకు, సైన్స్ గ్రూపు విద్యార్థులకు మార్చి 2 నుంచి 7వ తారీకు వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను ప్రధాన ఆచార్యులు బి.ఎస్.ఆర్.వి ప్రసాద్ పర్యవేక్షణలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఉషారాణి నిర్వహించనున్నారు. కళాశాలలోసీసీ కెమెరాల నిఘా మాటున పకడ్బందీగా జరిగే ఈ పరీక్షలలో సైన్స్ గ్రూపు విద్యార్థులు (రెండవ సంవత్సరం) ఎంపీసీ 81 మంది, బైపిసి 63 మంది పాల్గొంటారు, అలాగే వృత్తి విద్యా కోర్సులైన ఆర్.ఈ.టి, ఓ.ఎ.ఎస్., ఏ అండ్ టీలలో మొదటి సంవత్సరం 70 మంది, రెండవ సంవత్సరం 30 మంది హాజరవుతారని అధ్యాపకులు తెలిపారు. సైన్స్ గ్రూపులకుఈ ప్రాక్టికల్ పరీక్షలు రెండో విడత కాగా,వృత్తి విద్య కోర్సులకు మూడో విడతగా మొవ్వ కాలేజీ లో నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలకు ఇంటర్మీడియట్ బోర్డ్ నుంచి సంబంధిత పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు పరీక్ష రోజున ఒక అరగంట ముందుగా సంబంధిత లాగిన్ ద్వారా తీసుకొని నిర్వహించడానికి ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారంలో ఆదేశాలు జారీ చేశారని వివరించారు.

ముస్లింలకు ఎమ్మెల్సీ ఇవాలి : అసిఫ్ బాషా

విశాలాంధ్ర-గన్నవరం : వైసీపీ మైనార్టీ ఓట్లుతో గెలిచి మైనార్టీలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సీఎం జగన్‌ను రాష్ట్ర మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అసిఫ్ బాషా డిమాండ్ చేశారు. దావాజిగూడెంలో మసీదు వద్ద సోమవారం గోడపత్రిక విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు కధర్,గుడివాడ అధ్యక్షులు మహబూబ్, దావాజిగూడెం గన్నవరం అధ్యక్షులు ఎస్ కె కరిముళ్ళ, షేక్ బజ్జి, మూసిలిం పెద్దలు పాల్గొన్నారు.

హిందూ హైస్కూల్‌కు రాష్ట్రస్థాయి పతకాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎస్‌కెపీవీవీ హిందూ హైస్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో పతకాలు సాధించి జాతీయస్థాయిలో అర్హత సాధించారని హెచ్ఎం కె.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం పతకాలు సాధించిన విద్యార్థులకు స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కమిటీ కార్యదర్శి కేఎల్‌వీ.మోహనరావు హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు క్రీడల్లో పతకాలు సాధించడం కార్వకారణమన్నారు. బాక్సింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. ఇటీవల రాజమండ్రి లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో అండర్ -17 విభాగం లో వి.మురళి,ఎస్ జై విజయ్ కుమార్, కె.కాశీ లక్ష్మిలు రజిత పతకం, జి. ఎల్లారెడ్డి,ఎం.బంగారు రెడ్డి,డి ప్రణీత రెడ్డి లు కాంస్య పతకం సాధించారు. అండర్ -14 విభాగం లో సి హెచ్ అంబికా లలిత రజిత పతకం, కె. సాయి సాత్విక్ కాంస్య పతకం, స్విమ్మింగ్ లో అండర్ -17 విభాగము లో బి.పుష్ప బంగారు పతకం. అండర్ -14 విభాగం లో పి.అనిత కుమారి,పి. కార్తీక్ వినయ్ మణికంఠ లు రజిత పతకాలు,కె.మోహన్ వంశీ కాంస్య పతకం. పాఠశాల విద్యార్థులు క్రీడల్లో సాధించిన ప్రగతి పట్ల ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అధ్యక్షుడు చిట్టూరి ఆనంద్ రామ సుధాకర్, జనరల్ సెక్రెటరీ కరెస్పాండెంట్ గోపిసెట్టి మల్లయ్య, కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. వి. సత్య ప్రసాద్, ఎస్ లక్ష్మి లు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

బహుముఖ ప్రజ్ఞా భూషణుడు గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : తనదైన ముద్రతో అన్ని రంగాలలోనూ విశేష ప్రతిభ కనిపిస్తూ ప్రజ్ఞను చాటుకునే డాక్టర్ వేముల హజరత్తయగుప్త బహుముఖ ప్రజ్ఞా భూషణుడని శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శివస్వామి, విశ్వహిందూ సంఘటన కార్యదర్శి టెక్కలి రాఘవులు తదితర ప్రముఖులు పేర్కొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన గుప్తాని శ్లాఘిస్తూ బహుముఖ ప్రజ్ఞాభూషణ బిరుదు ప్రదానం రజత కిరీట ధారణతో చేశారు. సన్మాన పత్రాన్ని శైవ క్షేత్రంలో సమర్పిం చారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేస్తూండగా వేలాదిమంది భక్తుల హర్ష ద్వానాల మధ్య పరమేశ్వరుని సమక్షంలో బిరుదు ప్రదానం జరిగింది. గుప్తా స్పం దిస్తూ శివరాత్రి పర్వదినాన శివానుగ్రహంతో ఈ బిరుదును అందుకుని సత్కరించడం గత జన్మ సుకృతమని అన్నారు. తల్లిదండ్రుల ఆశీర్వాదబలమని అన్నారు.

మానసిక ఆరోగ్యమే నిజమైన ఆరోగ్యం

విశాలాంధ్ర-గన్నవరం : నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యం లో ఈదర గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నాగ జోస్నా మాట్లాడుతూ విద్యార్థులు యువత మరకద్రవ్యాలు బానిసల్యే పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ యం డి వసంత కుమారి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ

విశాలాంధ్ర-నందిగామ: ఉచిత స్పోకెన్ ఇంగ్లిషు క్లాసులు సద్వినియోగం చేసుకోండి. నందిగామ ఆర్డిఓ ఎ.రవీంద్రరావు నందిగామ ది న్యూ ఇండియా జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నందిగామలో ఏర్పాటు చేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లిషు క్లాసులను నందిగామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ ఆర్డిఓ ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. ది న్యూ ఇండియా జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో నందిగామ పాత కరెంట్ ఆఫీస్ బజారులో విన్నినిత్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లిషు క్లాసులను నందిగామ ఆర్డిఓ ఎ.రవీంద్ర రావు ప్రారంభించారు. సీనియర్ పాత్రికేయులు ఘంటా విజయ్ కుమార్ మాట్లాడుతూ మాతృబాషపై పట్టుఉన్న ప్రతిఒక్కరికి ఇంగ్లిషు తప్పకుండా మాట్లాడుతారని పేర్కొన్నారు. ది న్యూ ఇండియా జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరా హుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ నందిగామ ప్రజలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లిషు క్లాసులు ఏర్పాటు చేయటం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ అధ్యాపకులు ఖాజా మహమ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎంతో క్రమశిక్షణతో, ఏకగ్రతతో మక్కువతో ఇంగ్లిషు బాష పై పట్టు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, విద్యావంతులు, ప్రతిభావంతులు పాల్గొన్నారు.

చెంచుల కాలనీలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణం 11వ వార్డు చెంచులు కాలనీలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వీరంకి నరసింహారావు గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలిపోయింది. చుట్టుపక్కల వారికి ఏ ప్రమాదం జరగలేదు. అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

సరకు రవాణాలో లక్ష్యాన్ని అధిగమించాయి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజన్ వార్షిక సరుకు రవాణా 30.1 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని 40 రోజుల ముందుగానే సాధించిందని రైల్వే అధికారులు సోమవారం స్పష్టం చేశారు.2022-23 ఆర్థిక సంవత్సరం మూసివేతకు 40 రోజుల ముందుగానే 30.1 మిలియన్ టన్నుల వార్షిక సరకు రవాణా లక్ష్యాన్ని అధిగమించి ఆదాయ లక్ష్యాన్ని రూ. 3257 కోట్లతో విజయవాడ డివిజన్‌కు మరో ఘనతగా నిలిచింది.గత ఏడాదితో పోలిస్తే 59.1% పెరిగిన లోడింగ్‌ను సాధించి 11.20 మెట్రిక్ టన్నులు సంపూర్ణ ఇంక్రిమెంటల్ లోడింగ్‌లో మన డివిజన్ 2వ స్థానంలో ఉంది. తూర్పు మధ్య రైల్వేలో ధన్‌బాద్ డివిజన్ 12.44 ఎమ్‌టిలో మొదటి స్థానంలో ఉంది. భారతీయ రైల్వేల మొత్తం ఇంక్రిమెంటల్ లోడింగ్‌లో 1/8 కంటే ఎక్కువ.విజయవాడ డివిజన్ స్థూల ఆదాయం గత నెల వరకు రూ.4407.01 కోట్లు, సరుకు రవాణా ఆదాయం రూ. 3309.74 కోట్లు. డివిజన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం స్థూల ఆదాయంలో మరోసారి 5000 కోట్ల మార్కును అధిగమించనుంది. విజయవాడ డివిజన్ యొక్క అత్యుత్తమ,అత్యధిక ఆదాయాలు 2018-19 సంవత్సరంలో నమోదు చేయబడిన రూ.5136 కోట్లు.డివిజన్‌కు బొగ్గు ప్రధాన కంట్రిబ్యూటర్ వస్తువుగా ఉంది, డివిజన్ నుండి వివిధ ఇతర గమ్యస్థానాలకు రవాణా చేయబడిన సరుకులో దాదాపు 52% వాటా ఉంది. సుమారు 15.12 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా చేయబడింది.దాదాపు 6 ఎమ్‌టి ఎరువులు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లోడ్ చేయబడిన రెండవ అత్యధిక సరుకు. కృష్ణపట్నం పోర్ట్ , కాకినాడ పోర్ట్ సైడింగ్స్ డివిజనల్ ఆదాయాలలో వారి ప్రధాన సహకారాలతో కీలక పాత్ర పోషించాయి.ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు ఈ అరుదైన ఘనత సాధించడంలో కమర్షియల్ సిబ్బంది కృషిని కొనియాడారు. డివిజనల్ రైల్వే మేనేజర్ శివేంద్ర మోహన్ మాట్లాడుతూ రికార్డు స్థాయిలో సరుకు రవాణా లోడింగ్ కోసం వాణిజ్య,నిర్వహణ సిబ్బంది. సాంప్రదాయ వస్తువుల లోడింగ్ వాటాను పెంచడానికి మరియు కోల్పోయిన వస్తువుల ట్రాఫిక్‌ను తిరిగి పొందేందుకు భారతీయ రైల్వే వినియోగదారుల కోసం హేతుబద్ధమైన ధరలకు వివిధ సరుకు రవాణా ప్రోత్సాహక పథకాలను అందజేస్తోందన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపుకు ముందు వార్షిక లోడింగ్ లక్ష్య గణాంకాలను సాధించడంలో సిబ్బంది కృషిని ప్రశంసించారు.

సర్ఫేశీ చట్టం 2002 కింద ఇ-వేలం ప్రకటన — **DCB BANK**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 9(1) కింద స్థిర ఆస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 కింద డీసీబీ బ్యాంకునకు చార్జి చేయబడిన స్థిర ఆస్తుల విక్రయం కొరకు బహిరంగ ఇ-వేలం ప్రకటన. ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు(లు)కు అధీకృత అధికారికి తెలియజేయునది ఏమనగా.. ఈ కింద పేర్కొన్న ఆస్తి డీసీబీ బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 కింద ఈ ఆస్తిని బ్యాంకు యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ కింద పట్టికలో పొందుపరచిన వివరాల ప్రకారం ఈ కింద ప్రస్తావించిన బకాయిలు మరియు ఈ కింద పట్టికలో పొందుపరచిన వివరాల ప్రకారం భవిష్యత్తు వడ్డీ, చార్జిలు మరియు వ్యయం మొదలైనవాటిని తిరిగిరాబట్టుకునేందుకు ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించబడుచున్నది. ఈ ఆస్తి "ఎక్కడ ఎట్లా ఉన్నదో అట్లాగే" మరియు "ఉన్నది ఉన్నట్లు" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" షరతుపై ఆస్తి విక్రయించబడును.

రుణగ్రహీత(లు) మరియు (సహ-రుణగ్రహీత(లు): 1) జయలక్ష్మి తాండు (రుణగ్రహీత) 2) జయలక్ష్మి మెస్ అండ్ హాస్టల్స్ (సహ-రుణగ్రహీత) 3) టి.కృష్ణవేణి (సహ-రుణగ్రహీత) 4. టి. నవీన్ కుమార్ (సహ-రుణగ్రహీత). రుణఖాతా నం.: డిఆర్‌ఎస్‌టిఐఎ00422357 & డిఆర్‌విఎల్‌విఐఎ00422354

స్థిర ఆస్తి యొక్క వివరాలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం ఎస్ఆర్‌ఓ పరిధిలు, గూడూరు మండలం, గూడూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఆర్ఎస్ నం.3/326-1, డోర్ నం.3/326-1, అసెస్‌మెంట్ నం.1245 లో 160.0 చదరపు గజాలు లేదా 133.78 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతో పాటు ఉన్న ఆస్తి మొత్తంగా.

హామీఉన్న బాకీ వివరాలు	రిజర్వు ధర	ఇ-వేలం తేదీ& సమయం	ధరావత్తు సొమ్ము డిపాజిట్	తనిఖీతేదీ& సమయం
రూ.29,02,557/- (20.01.2020నాటికి)	రూ. 13,60,000/-	10.03.2023 న ఉ.11:30 నుంచి	రూ. 1,36,000/-	04.03.2023 (ఉ.10గం.నుంచి మ.5.00 గం.)
స్వాధీనత స్వభావం: భౌతికం				

వేలంలో పాల్గొనుటకు అభ్యర్థన లేఖ, కేవైసీ, పాన్‌కార్డ్, ఈఎండీ ప్రూఫ్‌తో పాటు ఇఎండీని సమర్పణకు చివరి తేదీ మరియు సమయం: 08 మార్చి 2023 న సాయంత్రం 5గంటల వరకు లేదా అంతకు ముందుగా. email id murali.pagadala@dcbbank.com -8008123434 & padda.raju@ dcbbank.com - 9885548845

ఇఎండీ మొత్తాన్ని డీడీ/నెఫ్ట్/ఆర్టీజీఎస్ ఏదో ఒకటి ద్వారా డీసీబీ బ్యాంక్, ఎకౌంట్ పేరు - RAOU NON PDC, Account No.0272955100223. IFSC Code DCBL0000027. అబిడ్స్ బ్రాంచ్ - హైదరాబాద్ పేరిట డిపాజిట్ చేయవలసిందిగా ఉద్దేశిత కొనుగోలుదారులు/బిడ్డర్లను కోరడమైనది.

ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులు క్రింది విధంగా:

1. ఇ-వేలం "ఎక్కడ ఎట్లా ఉన్నదో అట్లాగే" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" ప్రాతిపదికన "ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్. 4 క్లోజర్ ఇండియా ద్వారా వేలం నిర్వహించబడుతుంది. (సంప్రదింపు సంఖ్య...... వారి వెబ్ పోర్టల్ https://www.bankauctions.in. నందు) ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయం యొక్క సాధారణ నియమ నిబంధనలను ని కలిగి ఉన్న ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ https://www.bankauctions.in నందు అందుబాటులో కలదు.
2. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తి/లపై ఎటువంటి రుణం భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, ఉద్దేశిత బిడ్డర్లు వారి బిడ్‌ను సమర్పించడానికి ముందుగానే వేలం వేయబడు ఆస్తి/లు యొక్క రుణభారం, టైటిల్ మరియు ఆస్తిపై ప్రభావం చూపు క్లెయిమ్‌లు/హక్కులు/ బకాయిలపై స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. బ్యాంక్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగానీ వేలం ప్రకటన ఏర్పర్చదు. బ్యాంక్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి / సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కు/ బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
3. బిడ్ విజయవంతం కాకపోతే ఎటువంటి వడ్డీ లేకుండా ఇఎండీ తిరిగి చెల్లించబడుతుంది. ఎటువంటి కారణం చెప్పకుండానే ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే లేదా వాయిదావేసే హక్కును దిగువ సంతకందారు కలిగి ఉంటారు. ఆఫర్ అంగీకరించబడితే, కొనుగోలుదారు వేలం రోజున వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇఎండీ మొత్తం మినహాయించి) డిపాజిట్ చేయాలి. కొనుగోలుదారు ఆ విధంగా డిపాజిట్ చేయడంలో విఫలమైతే ఇఎండీ కోసం జమ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. కొనుగోలు ధర యొక్క మిగిలిన మొత్తాన్ని విక్రయం నిర్ధారించబడిన 15వ రోజున లేదా అంతకు ముందు చెల్లించవలెను. నిర్దేశ వ్యవధిలో చెల్లింపు చేయనట్లయితే ఇఎండీ కింద డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలు / పన్నులు / స్టాంప్ డ్యూటీ / రిజిస్ట్రేషన్ ఫీజు / జరిబ్ రుసుము కొనుగోలుదారు విడిగా భరించాలి.
4. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద నిర్దేశించబడిన నియమాలు / షరతులకు లోబడి అమ్మకం ఉంటుంది.

సం/-
అధీకృత అధికారి
డీసీబీ బ్యాంక్ లిమిటెడ్

తేదీ: 21/02/2023
ప్రదేశము : విజయవాడ

విశాలాంధ్ర

ఎన్టీఆర్ జిల్లా

ప్రభుత్వ హాస్టళ్లలో వసతుల పర్యవేక్షణ

విశాలాంధ్ర-మైలవరం : సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నిర్ణయాల మేరకు మైలవరం మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం డీఎన్‌టీ బాలుర హాస్టల్ మండల సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి షేక్ శిరీన్ పర్యవేక్షించారు. తొలుత విద్యార్థులు ఉద్దేశించి జరిగిన సమావేశానికి న్యాయవాది బుద్ధవరపు వెంకటరావు అధ్యక్షత వహించగా వేదికపై హాస్టల్ వార్డెన్ హనుమానాయక్ పాల్గొన్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో జరుగుతున్న వసతి భోజనం వారికి అందాల్సిన కాస్మోటిక్ వస్తువులు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లో రెండు సంవత్సరాలుగా కాస్మోటిక్ బిల్లులు సోషల్ వెల్ఫేర్‌లో ఆగిపోయి ఉన్నాయని దీంతో విద్యార్థులకు కాస్మోటిక్ వస్తువులు ఇవ్వ లేకపోతున్నానని తెలిపారు. భోజనంలో వంట ఏ విధంగా తయారు చేస్తుంది. ఏమిటనేటి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు మరియు తాగునీరు సమస్యను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలల మూసివేత మంచిది కాదు

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలో 10మంది లోపు పిల్లలు ఉన్న పాఠశా లలను సమీప పాఠశాలల్లో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మంచిది కాదని దీనివలన గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు కనుమరుగై బడుగుబలహీన అణగారిన పేదవారికి విద్య దూరమయ్యే అవకాశం ఉందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేముల భిక్షమయ్య ప్రభుత్వానికి హితవు పలికారు. ఎస్టీయూ విజయవాడ రూరల్ మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలకు ఒక్క కిలో మీటర్ లోపు ఉన్న 4250 పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠ శాలకు విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ విలీనాన్ని రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రుల కమిటీలు, విద్యార్థి సంఘాలు వ్యతిరేకించినప్పటికిని బలవంతంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థపై పాఠశాలల విలీనాన్ని రుద్దిందని దీనివల్ల బడి మానే పిల్లల సంఖ్య పెరిగింద న్నారు. ఇప్పుడు 10 మందిలోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేసి సమీప పాఠ శాలకు విలీన చేసే ప్రక్రియ మొదలుపెట్టిందని దీనివలన 2500 ప్రాథమిక పాఠశాలలు గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పాఠ శాలల విలీన ప్రక్రియ రాష్ట్రంలోని గ్రామీణ పేద విద్యార్థులకు చదువు అందించే విధంగా లేదని వారికి పాఠశాలలను దూరం చేసి తద్వారా చదువును దూరం చేసే విధంగా ఉందన్నారు.

ఇది విద్యావ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తిరోగామి చర్య అని దీనిని రాష్ట్రోపాధ్యాయ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పాఠశాలల విలీన ప్రక్రియ ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉన్న కారణంగా వెంటనే ఈ ప్రాథమిక పాఠశాల విలీన ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ నియామకపు డీఎస్సీని ప్రకటించి కొత్త ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు విద్యను మరింత చేరువ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తౌతున్నప్పటికీ రాష్ట్రంలోని సుమారు 19 లక్షల ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులకు ఎటువంటి ఆర్థికపరమైన సదుపాయం కల్పించలేదన్నారు. జగన్ తన పాదయాత్ర లో అధికారంలోకి వచ్చిన వెంటనే వారం రోజుల్లో రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, తాను ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వెంటనే సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం) విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని సీపీఎస్ రద్దుకు ఎటువంటి హామీ ఇవ్వని రాజస్థాన్, ఛత్తీగఢ్, పంజాబ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు సీపీఎస్ రద్దు చేసి వారి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం) అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ మన రాష్ట్రంలో కూడా వెంటనే సీపీఎస్ రద్దు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలో సీపీఎస్ రద్దుకై రాష్ట్రోపాధ్యాయ సంఘం పెద్దఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ కొమ్ము ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కోట.శ్యామ్ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరం తొలగింపు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు : వట్టికొండ

విశాలాంధ్ర-వీరులపాడు: 67 రోజులుగా ప్రశాంతంగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష విరమించాక దౌర్జన్యంగా సీఐ, ఎస్ఐలు దీక్షా శిబిరాన్ని తొలగించారని ఇటువంటి చర్యలు ఖండిస్తున్నట్లు వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ సీనియర్ నాయకుడు వట్టికొండ చంద్రమోహన్ సోమవారం తెలిపారు. చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రాంతమైన వాతావరణంలో సోమవారం 67వ రోజు దీక్ష నిర్వహించిన అనంతరం ఎస్సై ప్రోద్బలంతో నందిగామ రూరల్ సీఐ ఐ.వి నాగేంద్రకుమార్, రెవిన్యూ సిబ్బంది కలిసి దీక్ష శిబిరాన్ని తీసివేయటం అత్యంత హేయమైన చర్యని, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని తీసివేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు అని ఆయన అన్నారు. ఈ చర్యకు నిరసనగా మంగళవారం మండల తహశీల్దార్‌కి మండల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు వట్టికొండ తెలిపారు.

వెల్‌కమ్ హోటల్‌లో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ సీతారాంపురం వెల్‌కమ్ హోటల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం టిఫన్ వంటకాల వద్ద ఒక్కసారిగా మంటలలు చేలరేగాయి. సిబ్బంది బయటకు పరుగులు తీశారు. అగ్నిప్రమాద సిబ్బందికి సమాచారం అందిచంగా, ఫైర్ ఇంక్షన్ ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. హోటల్‌లోని వంట సామాగ్రి అగ్నికి అహూతి అయింది. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. ఈమేరకు సూర్యారావు పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను ప్రతి సోమవారం అమ్ముతారని, మాస్టర్ ట్రైనర్ సీహెచ్ రాణీ తెలిపారు. ఈసందర్భంగా పీఎండీఎస్‌పై రైతులకు అవగాహనర్యాలీ నిర్వహించారు. పీఎం డీఎస్ చేయడంతో భూమి సారవంతం అవుతుందని మండల వ్యవసాయ అధికారి సురేష్ వెల్లడించారు. సూర్యరశ్మి నేరుగా భూమిపై పడటం వల్ల భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోతాయన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరావు, ఏసమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాస్సే డైనాస్టార్ పోటీలు 2023 ను టఫె ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టఫె- ట్రాక్టర్స్ అండ్ పార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్, ప్రపంచంలో మూడవ అతి పెద్ద ట్రాక్టర్ దిగ్గజం. 'మాస్సే డైనాస్టార్ పోటీ సబ్బ బడే ఆల్రౌండర్ కి తలాష్ 2023:- సీజన్ 1 ను ప్రారంభించింది. ఇది మాస్సే ఫెర్గూసన్ డైనా ట్రాక్ టాక్టర్ను ఉపయోగించి సృజనాత్మకమైన ఆలోచన కలిగిన రైతులు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్లు, విద్యార్థులు, విద్యావేత్తలు, ఎవరైనా వ్యక్తులు, సంస్థల కోసం చేపట్టిన ఆన్లైన్ శోధన. పోటీలో విజేతకు రూ.7.5 లక్షల విలువైన మాస్సే ఫెర్గూసన్ 241 డైనా ట్రాక్ ట్రాక్టర్ను బహుమతిగా అందజేస్తారు. మొదటి ఇద్దరు రన్నర్స్-అప్స్ కు ఒక 8 గ్రాముల బంగారు నాణెం చొప్పున బహూకరిస్తారు, పాల్గొన్న వారిలో టాప్ 20లో ఎంపికైన ఒక్కొక్కరికీ రూ.5 వేల విలువైన బహుమతులు అందజేస్తారు.

స్పందనలో సత్వర పరిష్కారం ఉండదు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా ప్రభుత్వం స్పందన కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించేలా చర్యలు చేపట్టింది. ఇక్కడ ఇచ్చిన ప్రతి అర్జీ ఆన్‌లైన్ చేసి, జవాబుదారీతనాన్ని పెంచాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు భిన్నంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమం కొనసాగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ విస్సన్నపేట మండలంలో జరుగుతున్న కార్యక్రమాన్ని చూపవచ్చు. మండల కేంద్రమైన విస్సన్నపేట పంచాయతీ శివారు రాజీవ్‌నగర్ రహదారి అభివృద్ధి కోసం ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగిన ఆప్రాంత వాసులు సుమారు నెలరోజుల క్రితం స్పందన కార్యక్రమంలో అర్జీ పెట్టుకున్నారు. దీనికి పరిష్కారం లభిస్తుందా అని సోమవారం స్పందన నిర్వహిస్తున్న తహశీల్దారు కె.లక్ష్మిని విచారించగా, స్పందనలో ఇచ్చిన అర్జీ ప్రకారం రహదారిని సర్వే చేయించేందుకు ఇంకా చాలా సమయం పడుతుందని సమాధానం ఇచ్చారు. ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే విషయమై స్పష్టత ఇవ్వకపోవటం గమనార్హం.

క్షతగాత్రునికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర-వీరులపాడు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరులపాడు గ్రామానికి చెందిన కనపర్తి జలకృష్ణ గాయపడి విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అదే గ్రామానికి చెందిన వాసిరెడ్డి రమేష్ క్షతగాత్రున్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశాడు. రమేష్ ఔదార్యాన్ని గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేశారు.

నరసాపురంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలో టీడీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ సోమవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజావ్యతిరేక పాలన, వైసీపీ శ్రేణులు రాష్ట్రంలో జరుపుతున్న విధ్వంసకర పాలనను వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర బ్రాహ్మణసంఘ నాయకుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షుడు మట్టా వేణుగోపాలరావు, మండల నాయకులు రాయల సుబ్బారావు, కె.రాజచంద్రమౌళి, నాదెళ్ల నాగమణి, మర్రిబోయిన వెంకటేశ్వరరావు(చిన్నోడు) తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గాంధీ కో ఆపరేటీవ్ బ్యాంక్ 95వ మహాజన సభ

విశాలాంధ్ర-విజయవాడ : ది గాంధీ కో-ఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 95వ మహాజన సభ ఆదివారం విజయవాడ సూర్యారావు పేటలోని రైల్వే ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. బ్యాంకు చైర్మన్ వేమూరి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో 14 మంది డైరెక్టర్లు, 3వేల మంది బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ ఈ బ్యాంకు 11 వందల కోట్ల రూపాయల టర్నోవర్‌తో, రిజర్వ్ బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణలో పని చేస్తూ లాభల బాటలో నడుస్తుందని తెలిపారు. 28వేల మంది సభ్యులతో నిర్వహిస్తున్న ఈ బ్యాంకులో రూ.680 కోట్ల డిపాజిట్లతో, రూ.420 కోట్ల లోను సదుపాయలను కల్పించామన్నారు. రూ.16కోట్ల షేర్ ధనంతో 12 బ్రాంచీలతో రూ. 60 కోట్ల సొంత ధనంతో ఏ-క్లాస్ బ్యాంకుగా అలరారుతూ రూ.12కోట్ల లాభాలతో నడుస్తుందన్నారు. ఈ లాభాల నుంచి 15శాతం డివిడెండ్‌గా సభ్యులకు రూ. 2.5 కోట్ల రూపాయలు పంచటం జరిగిందని, 5శాతం కరోనా బాధితులకు వడ్డీ మాఫీ చేయటం జరిగిందని తెలిపారు. తొలుత కార్యదర్శి అప్పారావు ముందుగా నిర్ణయించ ఎజెండా ప్రకారం ఒకొక్క అంశంపై పూర్తి నివేదిక సమర్పించారు. దాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. సీనియర్ జర్నలిస్టు, బ్యాంకు ప్రతినిధి మహబూబ్ ఆజం మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న ఈ బ్యాంకు బ్రాంచీలను ఈ ప్రాంతాలలో మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మహిళా డైరెక్టర్‌కు స్థానం కల్పించాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ ఆజం సూచించిన అంశాలపై ఆర్‌బీఐ అనుమతి కోరుతామని తెలిపారు.

వీరరాఘవపురంలో గడపగడపకూ వైసీపీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని పుట్రేల పంచాయతీ శివారు వీరరాఘవపురం గ్రామంలో సోమవారం గడపగడపకూ కార్యక్రమాన్ని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి నిర్వహించారు. కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, సర్పంచి కారుమంచి స్వాతి, ఎంపీపీ పి.మెర్సీ వనజాక్షి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, డీసీసీబీ సభ్యురాలు భూక్యా రాణి, వైసీపీ మండలసారథి అనుమోలు శివబాజి పాల్గొన్నారు.

AVANTEL LIMITED

షేర్ సర్టిఫికేట్ పోగొట్టుకొనుట గురించి నోటీసు

(గతంలో అవంటెల్ సాఫ్టెక్ లిమిటెడ్)

ఘంటా చంద్రశేఖర్ అను నేను, 74-2-1/1, ఎఫ్-203, తుమ్మల రెసిడెన్సీ, 5వ లేన్, పండరీపురం, అశోక్ నగర్, విజయవాడ-520007లో నివాస ముంటున్నాను. పైన పేర్కొన్న కంపెనీలో ఉన్న, క్రింద పేర్కొన్న షేర్లను రిజిస్టర్డ్ హోల్డర్ అయిన నేను, ఇందుమూలంగా పేర్కొన్న షేర్లకు సంబంధించి షేర్ సర్టిఫికేట్‌లు పోగొట్టుకున్నాను, ఎక్కడ కనపడలేదు. మరియు డూప్లికేట్ సర్టిఫికేట్ జారీ కోసం నేను కంపెనీకి దరఖాస్తు చేసాను. క్రింద పేర్కొన్న షేర్లకు సంబంధించి క్లెయిమ్ ఎవరైనా కలిగి ఉన్న ఈ తేదీ నుండి 15 రోజులలోపు ఫ్లాట్ నెం. 68 & 69, 4వ అంతస్తు, జూబ్లీ హైట్స్, జూబ్లీ ఎన్క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్:500081 వద్ద అటువంటి క్లెయిమ్‌లను కంపెనీకి సమర్పించగలరు. లేనిపోతే కంపెనీ డూప్లికేట్ సర్టిఫికేట్ జారీ చేయడానికి కొనసాగుతుంది మరియు కంపెనీ ఎటువంటి తదుపరి లావాదేవీలను స్వీకరించదు.

ఫోలియో నం-ASL002412; సర్టిఫికేట్ నం-30888; క్రమసంఖ్యలు-4004117-4004216; షేర్ల సంఖ్య-100

VIJAYAWADA | 19th Feb 2023

గవర్నర్ వీడ్కోలు సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్‌కు నియమితులైన కారణంగా ప్రభుత్వ పక్షానా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. స్థానిక ఎకన్వెన్షన్ సెంటర్‌లో 21వ తేది మంగళవారం నిర్వహించనున్న గవర్నర్ వీడ్కోలు కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ పదవీకాలంలో ఎనలేని సేవలందించారని, ఆయన ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీడ్కోలు కార్యక్రమానికి సీఎ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరు కానున్నారన్నారు. న్యాయమూర్తులు, క్యాబినెట్ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ సలహదారులు, ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికి వారికి కేటాయించిన సీట్లలో ఆశీనులయ్యేల చర్యలు తీసుకోవాలన్నారు. సభ వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఎల్ఇడి స్కీన్‌ల ఏర్పాటు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అతిధులకు ఆతిథ్యం అందించేలా ప్రోటోకాల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీఎస్‌వో పీ.కోమలిపద్మ, డీఐపీఆర్‌వో ఎం.సురేంద్రనాథ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇఇ వీవీ.సుధాకర్ పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో జిల్లాని అగ్రస్థానంలో నిలిపుదాం

పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధంచేసి ఫలితాల్లో ఈ ఏడాది జిల్లాను అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంబందిత అధికారులను ఆదేశించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న మోడల్ పరీక్షల ప్రశ్నపత్రాలను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సోమవారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలను ఎదుర్కోనేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యా శాఖాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాల నాయకులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పరీక్షల విధానన్ని ముందుగానే విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ముందుగానే పరీక్షల్లో విద్యార్థి నైపుణ్యాన్ని తెలుసుకునేలా ముందుస్తు పరీక్షలు నిర్వహించేందుకు మోడల్ పేపర్లను రూపొందించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్ నాయుకులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎస్.నుపూర్ అజయ్, డీఆర్‌వో కే.మోహన్‌కుమార్ డీఇవో సీవీ.రేణుక, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, మహిళ కన్వీనర్ సీహెచ్.ప్రణీత, నగర కమిటీ సభ్యులు పీ.బాలు పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందనలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్పందనలో అర్జీలు స్వీకరించడంలో నూతన విధానం వల్ల అర్జీదారుడు తన సమస్యను సంబంధిత జిల్లా స్థాయి అధికారి దృష్టికి తీసుకువచ్చే వెసులుబాటు కల్పించడంతో కొంత మేరకు అర్జీల పరిష్కారం త్వరితగతిన జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా అధికారి స్థాయిలో పరిష్కారం కాని సమస్యను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ దృష్టికి లేదా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు వారి పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జే.సునీత, ఎస్‌వో పీ.కోమలిపద్మ, ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీవో సీహెచ్.శైలజ, డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాసరావు, పశు సంర్థక శాఖ జేడీ కే.విద్యాసాగర్, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కే.అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీకుమార్, హౌసింగ్ పీడీ శ్రీదేవి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎం.విజయభారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విజయ డెయిరీ ఉద్యోగి ఆత్మహత్య!

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ డెయిరీ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం అరండల్‌పేట మసీదు వీధికి చెందిన మహ్మద్ బాబ్జాన్(30) ఐదేళ్లుగా విజయపాలడెయిరీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. ఏడాది బాబు సంతనం. రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరులోని దర్గాకు వెళ్లి అతని కుమారుని పుట్టింటుకలు తీయించాడు. తిరిగి ప్రయాణంలో అతని భార్య బంగోలులోకి బంధువుల ఇంటికి వెళ్లింది. అతని బంధువులు అరండల్‌పేటలోని ఇంటికి వెళ్లాడు. ఫోన్‌లు చేస్తున్నా స్పందన లేకపోవడంతో దగ్గర ఉన్న బంధువులకు చెప్పారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి చీరతో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న గవర్నర్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతి కారణాలు ఇంకా తెలియరాలేదు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం బకాయిలను చెల్లించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, సంబంధిత అధికారులైన ఎంపీడీవో, ఎమ్మార్వో ,ఏవో లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్బీకేలకు రైతులు ధాన్యం అమ్మి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదని, రైతులు ఆర్థికపరంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కనుక వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం బకాయిలను రైతులకు చెల్లించి వారి కష్టాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటీయుసి కార్యదర్శి జాన్పాటి వెంకటేశ్వరరావు, జి దామోదర్ రెడ్డి, అనుబంధ సంస్థ నాయకులు మీసాల గోపాలరావు, నాళ్ళ చిన్న సత్యం బాబు, చెరకు నర్సారెడ్డి మద్ది రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంవి నరసింహారెడ్డి, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : 21న సూర్యారావుపేట సెక్షన్, మాచవరం సబ్ స్టేషన్, 11కేవీ దాసాంజనేయ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తము మంగళవారం ఉదయం 8 నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయవాడ టౌన్ ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు : మాచవరం, బీఆర్‌టీఎస్ రోడ్, కాన్సర్ హాస్పిటల్ ఏరియా, నార్లవారివీధి, కుటుంబరావు వీధి, బుల్లెమ్మ వీధి, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోతినేని వారి వీధి, అక్కుల్ల తాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ఏరియా, పడవలరేవు, బీఆర్‌టీఎస్ రోడ్ నుండి మాచవరం ఆంజనేయ స్వామి గుడి మధ్య ఉన్న ఏలూరు రోడ్ వైపు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని పేర్కొన్నారు. ఆయా ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు బ్రహ్మయ్యకు మాతృభాష సేవా శిరోమణి పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ : సీనియర్ పాత్రికేయులు బహు గ్రంథ రచయిత తెలుగు తోరణం పత్రిక సంపాదకులు అన్నవరపు బ్రహ్మయ్యను మాతృభాష సేవ శిరోమణి పురస్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషా సంఘం ఎంపిక చేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు విజయబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును విజయవాడలో 21న జరిగే అధికారిక కార్యక్రమంలో అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 1981 వ సంవత్సరంలో జర్నలిజంలో ప్రవేశించిన అన్నవరపు బ్రహ్మయ్య వివిధ హెూదాలలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి దిన పత్రికల్లో పని చేశారని, ప్రస్తుతం తెలుగు తోరణం పత్రికకు వ్యవస్థాపక సంపాదకునిగా ఉన్నారని తెలిపారు. ఆయన జీవన వికాసం, తొలి వైద్యులు, సర్దార్ సంజన్న, కేశఖండన వంటి పలు పుస్తకాలను రాశారని వివరించారు.

78వ సచివాలయంలో ఆధార్ కార్డ్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజలు తమ అవసరాల నిమత్తం ఆధార్ కేంద్రాలు చుట్టూ తిరగకుండా ఇక నుంచి ఇంటి వద్ద నుంచే ఆధార్ కార్డు సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన 17వ డివిజన్ తంగిరాల రామిరెడ్డి తెలిపారు. తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇంఛార్జి దేవినేని అవినాష్ సూచనల మేరకు 17వ డివిజన్ కార్పొరేటర్ రామిరెడ్డి సోమవారం డివిజన్‌లోని 78వ సచివాలయంలో ఆధార్ కార్డ్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సాంకేతికత ఆధారంగా ఒక నుంచి ఇంటి వద్దకే ఆధార్ కార్డు సేవలను అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శాసన మండలిలో 50శాతం బీసీలకు అవకాశం కల్పించటంపై హర్షం

విశాలాంధ్ర-విజయవాడ : శాసనమండలిలో వెనుకబడి తరగతులకు 50శాతం అవకాశాలు కల్పించడమంటే ఇది మరో చరిత్రకు శ్రీకారమని వైసీపీ పార్టీ విజయవాడ తూర్పు నియోజకవర్గ బీసీ విభాగం తరపున తాడికొండ రంగబాబు హర్షం వ్యక్తం చేశారు. పటమట ఫర్నిచర్ షాపు వద్ద బీసీనాయకుల సమావేశంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదిగేందుకు ఇంతలా గతంలో ఏ ముఖ్యమంత్రి బాధ్యతతో ఆలోచించి పనిచేయలేదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందనలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార దిశగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మేయర్, కమిషనర్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ప్రజలు నుంచి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర పాలక సంస్థ ద్వారా ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో ఎదురౌతున్న ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ స్పందనలో పట్టణ ప్రణాళిక-3, ఇంజనీరింగ్-2, రెవిన్యూ-1, ప్రజారోగ్యం-1, ఎస్టేట్ విభాగం-1, జేడీ అమృత్-1 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు ఎం.శ్యామల, కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, సిటీ ప్లానర్ ప్రసాద్, యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, బీ.శ్రీనివాస్‌రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ బొమ్మలు స్టిక్కర్లు ప్రజాగ్రహం నుండి కాపాడలేవు

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : సెల్ ఫోన్ల పైన, ఆసుపత్రి ఓపి ల్యాబ్ రిపోర్ట్ లపైన, పాసుపుస్తకాల పైన, సర్వే రాళ్లపైన, విద్యార్థుల పుస్తకాల పైన, మరణ ధ్రువీకరణ పత్రాల పైన, సీఎం జగన్ బొమ్మలు స్టిక్కర్లు వేసుకున్నంత మాత్రాన ప్రజాగ్రహం నుంచి కాపాడలేవని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కొండపల్లి 6వ డివిజన్లో ఇదేమి ఖర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చివరికి ఆసుపత్రి ఓపిచీటీలు, ల్యాబ్ రిపోర్టులపై న కూడా బొమ్మలు వేసుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, డాక్టర్ గంగా మధుసూదన్ రావు, ఎండ్లూరి సుబ్బానాయుడు, తుమ్మల శ్రీనివాసరావు, కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా

భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా వైసిపి ప్రభుత్వ పాలన సాగుతుందని టిడిపి ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. అనపర్తిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ను అడ్డుకోవటమే కాకుండా పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ, సోమవారం కొండపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్టేషన్ సెంటర్ నుండి మటన్ మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రాజకీయ పార్టీలకు, కుల మతాలకతీతంగా అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఎ. కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు, రేషన్ కార్డులు, మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మండలంలో ఉన్న అన్ని గిరిజన తండాలలోని కిడ్నీ బాధితులందరికీ రూ 38 కోట్లతో శుద్ధి చేసిన కృష్ణా జలాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గొల్లమందల తండాలో ప్రజల సౌకర్యార్థం సెంటున్నర భూమిని కొనుగోలు చేసి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి తన సొంత నిధులు రూ.లక్ష రూపాయలు ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యాగనియా, వైస్ ఎంపీపీలు, గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, సర్పంచ్ వెంపాటి రజిని, తహసీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పి వి ఎస్ నాగేశ్వరరావు, ఎంఈఓ ఎం.రాజశేఖర్, పి ఆర్ ఏ ఈ సిహెచ్ లక్ష్మి, డాక్టర్ రాధిక, హౌసింగ్ ఏఈ ఎం.రత్నజ్యోతి, ఏవో షేక్ టిప్పు సుల్తాన్, విద్యుత్ ఏఈ నాగరాజు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, పిఎసిఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల పంచాయతీలు, రాజారెడ్డి రాజ్యాంగాలకు భయపడేదే లేదు : బేగ్

విజయవాడ-విశాలాంధ్ర (వన్ టౌన్) : పులివెందుల పంచాయితీలు, రాజారెడ్డి రాజ్యాంగాలతో ఎవరు భయపడరని టీడీపీ మైనారిటీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వంశీ అనుచరులు వైసీపీ గుండాల దాడిని ఖండిచారు. రాష్ట్రంలో సైకోలకు గుండెల్లో భయం మొదలైందని తెలుగుదేశం పార్టీని ధీటుగా, దమ్ముగా ఎదురుకోలేక కార్యాలయాలపై దాడులు సిగ్గుచేటు అన్నారు. వైసీపీ పార్టీ దిగజారుడు రాజకీయాలు రోజు రోజుకు రాష్ట్రంలో ఎక్కువ అయిపోయాయన్నారు. నారా చంద్రబాబు నాయుడు గారికి వస్తున్న ప్రజాధారణ చూసి నేరుగా ఎదురుకోలేని తాడేపల్లి రాజప్రసాదం ప్యాలెస్ పిల్లి అధికారులను అడ్డంపెట్టుకొని ఆయనను అడ్డుకోవాలని చూడటం సిగ్గు చేటు అన్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి చేసి కార్యాలయ సామగ్రి ధ్వాంశం చేయడం, వాహనాలు తగలపెట్టడం దుర్మార్గపు చర్యలని పేర్కొన్నారు. అధికారం చేతిలో ఉందని ఏదిపడితే అది చేస్తారా, ఏదైనా ఉంటే హుందాతనంగా ఎదురుకోవాలి తప్పా దాడులు చేస్తే అది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదు. జగన్ రెడ్డి ప్రజాక్షేత్రంలో నిలబడే దమ్ములేకే జగన్ రెడ్డి ఆ పార్టీ నేతలు ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు. అతికొద్ది రోజులలోనే వైసీపీ పార్టీని భూస్థాపితం చేసి, వైసీపీ పార్టీ నేతలను రాష్ట్రము నుంచి రాష్ట్ర ప్రజానీకం తరిమి తరిమి కొట్టనున్నారని అయన ఈ సందర్భంగా తెలిపారు.